క్లుప్తంగా

వాసవానిపాలెంలో ఎంవీవీ సహపంక్తి భోజనం



వాసవానిపాలెంలో సహపంక్తి భోజనం చేస్తున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

ఎంవీపీ కాలనీ: విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ శుక్రవారం 19వ వార్డు వాసవానిపాలెంలో పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలపై పలువురు గ్రామస్తులతో ముచ్చటించడంతో పాటు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎర్నినమ్మ నివాసంలో పార్టీ శ్రేణులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు నాయకులు దాసు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతోనే వైఎస్సార్‌సీపీ గెలుపు



మాట్లాడుతున్న పల్లా దుర్గారావు

బీచ్ రోడ్డు: సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చే విధంగా అందరం కలిసి సమన్వయంతో పని చేయాలని ఆ పార్టీ 28వ వార్డు ఇన్‌చార్జి పల్లా దుర్గారావు అన్నారు. శనివారం జీవీఎంసీ 28వ వార్డు కార్పొరేటర్ పల్లా అప్పలకొండ ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్లు, గృహసారథులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కోసం ప్రజలకు వివరించాలన్నారు. వైఎస్సార్‌సీపీ గెలుపు లక్ష్యంగా కష్టపడాలని పిలుపునిచ్చారు.

కోవిడ్ అనంతరం గుండె వ్యాధుల్లో మార్పులు



జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న వైద్యులు

బీచ్ రోడ్డు: కోవిడ్ మహమ్మారి అనంతరం గుండె వ్యాధుల్లో అనేక మార్పులు సంభవించాయని కెనడా దేశం కార్డియాలజీ వైద్యుడు మామ్స్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో శనివారం వుమెన్ కార్డియాక్ కేర్–2024 సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాధుల్లో వచ్చిన మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆహారపు అలవాట్లు, రోజూ వ్యాయామం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పినాలీ, డాక్టర్ మిరావట్, డాక్టర్ రమాబాలా, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ వ్యాలీలో పట్టభద్రుల దినోత్సవం



పిల్లలకు పట్టాలు అందిస్తున్న అతిథులు

ఆరిలోవ: విశాఖ వ్యాలీ స్కూల్‌లో శనివారం కిండర్‌గార్డెన్ పిల్లల పట్టభద్రుల దినోత్సవం ఘనంగా జరిగింది. విశ్రాంత పోలీస్ అధికారి, జాతీయ ఒలింపిక్ అధ్యక్షుడు టి.ఎస్.ఆర్.ప్రసాద్, జిల్లా స్పెషల్ జడ్జి ఆనంది, పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరి ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లల్లో ఆత్మన్యూనతాభావం పోతుందన్నారు. పిల్లలకు ఉన్న ఆసక్తిని బట్టి ఒత్తిడి లేని విద్య అందించాలన్నారు. అనంతరం చిన్నారులకు అతిథులు కిండర్ గార్డెన్ పట్టభద్రుల పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శం



చినగదిలి నుంచి సూర్యతేజానగర్ డబుల్ రోడ్డు

- 12వ వార్డులో రూ.16.20 కోట్లతో నిర్మాణాలు
- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

గెడ్డలపై బ్రిడ్జిల నిర్మాణం రూ.6.93 కోట్లు	రోడ్లు, కాలువల నిర్మాణం రూ.2.78 కోట్లు	ఓపెన్ జిమ్ రూ.5 లక్షలు
గెడ్డ రక్షణ గోడలు రూ.71.75 లక్షలు	శ్మశానవాటికల రక్షణ గోడల నిర్మాణం రూ.68.25 లక్షలు	



ఆరిలోవ: తూర్పు నియోజకవర్గంలో వార్డులు అభివృద్ధి బాట పట్టాయి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచాయి. గతంలో టీడీపీ ప్రభుత్వం ఆరిలోవ ప్రాంతంపై చిరుకన్ను వేసింది. 2019 వరకు వార్డులో ఎలాంటి సదుపాయాలు కల్పించకుండా నిర్వీర్యం చేసింది. 2021లో జీవీఎంసీ ఎన్నికల్లో గెలిచిన కార్పొరేటర్లు వార్డుల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టారు. జీవీఎంసీ అధికారులు, నగర మేయర్ దృష్టికి వార్డుల్లో సమస్యలను, అవసరాలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారు. ఇందులో భాగంగా జీవీఎంసీ 12వ వార్డులో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. రోడ్లు, కాలువలు, గెడ్డల ఆధునికీకరణ, బ్రిడ్జిల నిర్మాణం, బస్ బేలు, పెదగదిలి కూడలిలో వాటర్ ఫౌంటైన్ ఏర్పాటు, సామాజిక భవనాలు తదితర వాటిని నిర్మించారు. ఆయా అభివృద్ధి పనులకు రూ.16.20 కోట్ల జీవీఎంసీ నిధులు వెచ్చించారు.

వంతెనల నిర్మాణం

జీవీఎంసీ 12వ వార్డులో అభివృద్ధి పనుల్లో భాగంగా రెండు చోట్ల పెద్ద బ్రిడ్జిల నిర్మాణం చేపట్టారు. వాటిలో సూర్యతేజానగర్, పార్వతీనగర్ మధ్య గెడ్డపై రూ.3.17 కోట్లతో రెండు వంతెనలు నిర్మించారు. పెదగదిలి, తోటగరువు మధ్యలో రూ.3.76 కోట్లతో మరో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. ఈ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. కొద్ది రోజుల్లో ఇది అందుబాటులోకి రానుంది.



సూర్యతేజానగర్ వద్ద నిర్మించిన బ్రిడ్జి



పెదగదిలి వద్ద ఓపెన్ జిమ్

రక్షణ గోడ.. వార్డులో గెడ్డలు, శ్మశానవాటికలకు ఇరువైపులా సుమారు రూ.1.60 కోట్లతో రక్షణ గోడల నిర్మాణం చేపట్టారు. సంతపాలెంలో గెడ్డకు రక్షణ గోడ నిర్మాణం పూర్తయింది. జ్యోతినగర్‌లో గెడ్డకు రక్షణ గోడ, శాంతినగర్ కొండవాలులో రక్షణలో భాగంగా రెయిలింగ్ పనులు జరుగుతున్నాయి.

ఓపెన్ జిమ్ ఏర్పాటు

వార్డులో ఒక చోట ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు. బీఆర్‌టీఎస్ రోడ్డు పక్కన పెదగదిలి శివాలయం ఎదురుగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి అందులో రూ.5 లక్షల నిధులతో పలు జిమ్ పరికరాలు సమకూర్చారు.



పెదగదిలిలో బస్‌బే

రోడ్లు, కాలువల అభివృద్ధి

వార్డులో రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టారు. ఇందు కోసం రూ.2.78 కోట్లు ఖర్చు చేశారు. బీఆర్‌టీఎస్‌లో చినగదిలి కూడలి నార్త్ షిర్డీ సాయిబాబా ఆలయం నుంచి సూర్యతేజానగర్ వరకు సుమారు 400 మీటర్ల పొడవున 20 అడుగుల ఇరుకు రోడ్డును విస్తరించారు. 60 అడుగుల నుంచి 80 అడుగుల వెడల్పుతో డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, ఇరువైపులా ఫుట్‌పాత్ ఈ రోడ్డు

వంతెనల నిర్మాణం గొప్ప విషయం



పెదగదిలి నుంచి తోటగరువు మధ్య, చినగదిలి నుంచి సూర్యతేజానగర్ మధ్యలో పెద్ద గెడ్డలపై బ్రిడ్జిల నిర్మాణం చేపట్టడం గొప్ప విషయం. ముంపు సమస్యలు తీరాయి. వార్డులో ఎప్పుడూ జరగని విధంగా రోడ్లు, కాలువలను నిర్మించారు. చాలా సంతోషంగా ఉంది.

– మాకరాజు, సంతపాలెం

చినగదిలి, సూర్యతేజానగర్ రోడ్డు సమస్య తీరింది..



బీఆర్‌ఎస్ రోడ్డు చినగదిలి జంక్షన్ నుంచి సూర్యతేజానగర్ మీదుగా ఆరిలోవ వెళ్లడానికి ఇరుకు రోడ్డు ఉండేది. ఈ రోడ్డు తరచూ గోతులు పడడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. వర్షం పడితే ప్రయాణం మరింత సమస్యగా మారేది. ఇప్పుడు ఈ మార్గాన్ని డబుల్ రోడ్డుగా విస్తరించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా రాకపోకలు సాగిస్తున్నాం. ఇందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు.

– శ్రీనివాసరావు, నెహ్రూనగర్

వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి



జీవీఎంసీ 12వ వార్డులో ఇప్పటికి సుమారు రూ.16 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాం. వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నాం. ఎన్నో ఏళ్లుగా అధ్వానంగా ఉన్న చినగదిలి, సూర్యతేజానగర్ రోడ్డుకు మోక్షం కల్పించాం. ఇంతవరకు ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా రెండు చోట్ల రూ.6.93 కోట్ల నిధులతో వంతెనలు నిర్మించాం.

– అక్కరమాని రోహిణి, 12వ వార్డు కార్పొరేటర్

కొనసాగుతున్న వైఎస్సార్‌సీపీలో చేరికలు

ఎంవీపీ కాలనీ: జీవీఎంసీ 19వ వార్డులో వైఎస్సార్‌సీపీలోకి చేరికలు కొనసాగాయి. గత కొద్ది రోజులుగా పెద్ద ఎత్తున వార్డు ప్రజలు వైఎస్సార్‌సీపీలో చేరుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పృథ్వీరాజు యువసేనతో పాటు 100 వార్డు యువకులు పార్టీలో చేరారు. శనివారం లాసన్స్‌బే కాలనీలోని ఎంపీ ఎంవీవీ కార్యాలయంలో 19వ వార్డు పార్టీ నాయకుడు సూరాడ దాసు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ వారికి వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని యువకులు తెలిపారు.

ఏయూ సమాచారమ్

ట్రాన్స్‌జెండర్స్ గుర్తింపుపై సదస్సు



ప్రసంగిస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం హ్యూమన్ జెనిటిక్స్ విభాగం ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్స్ గుర్తింపు అంశంపై శనివారం ఒకరోజు అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఏయూ వీసీ ప్రసాదరెడ్డి సదస్సును ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమజంలో ప్రత్యేక అవసరం, ప్రాధాన్యత కలిగిన అంశాలపై సదస్సును నిర్వహించడంపై సంతోషం వ్యక్తం చేశారు. కృష్ణా ఐవీఎఫ్ క్లీనిక్ వైద్యుడు డాక్టర్ జి.ఎ.రామరాజు మాట్లాడుతూ లింగ గుర్తింపులో జీవ సంబంధమైన అంశాలను వివరించారు. అమెరికాలోని కెంటరీ నగరం చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డెబొరా నకటోలా లింగ నిర్ధారణ రక్షణ అంశంపై ప్రసంగించారు. కోల్‌కతాలోని కేఎఫ్‌సీ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ అనిర్బాన్ మెజుందార్ ట్రాన్స్‌జెండర్స్‌కి హార్మోన్‌ల చికిత్సతో మెరుగైన జీవన ప్రమాణాలను అందించడంపై అవగాహన కల్పించారు. ఏయూ న్యాయ కళాశాల విశ్రాంత ఆచార్యుడు ఎస్.నిర్మల మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్స్‌కు సమాజం నుంచి ఎదురయ్యే సమస్యలు, వివక్షత చట్టపరమైన రక్షణ, హక్కుల గురించి ప్రసంగించారు. యూనివర్సిటీ ఆఫ్ ఇండోనేషియా ఆచార్యుడు సుల్తానా, హ్యూమన్ జెనిటిక్స్ విభాగాధిపతి ఆచార్య వి.లక్ష్మి, రచన ముద్రబోయిన, జి.కోమలి, డాక్టర్ పద్దయ్య, డాక్టర్ సంధ్య దీపిక, తదితరులు ప్రసంగించారు. సాయంత్రం నిర్వహించిన ముగింపు సమావేశంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్‌స్టీఫెన్ పాల్గొన్నారు.

కార్పొరేట్ రంగంలో పోటీతత్వం



విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న ఆచార్య కిషోర్‌బాబు

ఏయూ క్యాంపస్: మార్కెటింగ్ విధానాలు, వ్యూహాలు మారుతున్న నేపథ్యంలో కార్పొరేట్ రంగంలో పోటీతత్వం పెరుగుతోందని కేఎల్ యూనివర్సిటీ డైరెక్టర్ ఆచార్య కిషోర్‌బాబు అన్నారు. ఏయూ కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో శనివారం జరిగిన మార్కెటింగ్ డైమెన్షన్స్–ఇండస్ట్రీ 4.0 అంశంపై ఆయన మాట్లాడారు. పోటీ ప్రపంచంలో లక్ష్య సాధనకు మార్కెటింగ్ సాధనంగా నిలుస్తుందన్నారు. కంటెంట్ డిజైన్, లాంగ్వేజ్, ఎమోషనల్ ఇంటిలిజెన్స్, బిహేవియర్ స్టడీస్, బ్యాక్ గ్రౌండ్ కాన్సెప్ట్స్, సామాజిక సంబంధాలు, సామాజిక అవసరాలకు అనుగుణంగా ప్రకటనల రూపకల్పన చేయాలని సూచించారు. డిజిటల్, బ్రాండ్ మార్కెటింగ్‌లు తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆచార్య కిషోర్‌బాబును విభాగం తరఫున సత్కరించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య జాలాది రవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డ్టార్ బి.సుబ్బయ్య, కె.వి.రమణమూర్తి, విభాగ విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో రాయితీపై శనగపప్పు విక్రయాలు



ప్రత్యేక కౌంటర్‌లో విక్రయిస్తున్న రాయితీ వస్తువులు

ఏయూ క్యాంపస్: పెదవాల్తేరు రైతుబజార్‌లో రాయితీపై శనగపప్పు, జొన్న పిండి, జొన్న నూక విక్రయిస్తున్నారు. తాజాగా రాయితీ శనగపప్పు 2 వేల కేజీలు వచ్చింది. శనగపప్పుని కిలో రూ.60, జొన్న పిండి, జొన్న నూక కిలో రూ.50 చొప్పున విక్రయిస్తున్నారు. ఈ రాయితీ సదుపాయాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని రైతు బజార్ ఎస్టేట్ అధికారి వరలక్ష్మి సూచించారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి



భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జె.రవి, తదితరులు

బీచ్ రోడ్డు: భగత్‌సింగ్ కలలగన్న సామ్యవాద లౌకిక రాజ్యస్థాపన జరగాలంటే యువత మేల్కోవాలని భారత నాస్తిక సమాజం కేంద్రం కమిటీ నాయకుడు జె.రవి పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా భారత నాస్తిక సమాజం, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం బీచ్ రోడ్డులోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకుని యువత ప్రశ్నించే గుణం అలవర్చుకోవాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను హరించి వేస్తుంటే యువత ఏమీ పట్టనట్టు వ్యవహరించడం సరికాదన్నారు. ఇలాగైతే భావితరాల భవిష్యత్తు ఏమౌతుందని ప్రశ్నించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాజం రాష్ట్ర అధ్యక్షుడు టి.శ్రీరామమూర్తి, వై.నూకరాజు, సునీత, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు సీఎం జగన్‌కే సాధ్యం



13వ వార్డులో సిద్ధం సభలో మాట్లాడుతున్న ఎంవీవీ సత్యనారాయణ



సిద్ధం సభలో పాల్గొన్న జనం

ఆరిలోవ: రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుకు మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావాలని విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ తెలిపారు. జీవీఎంసీ 13వ వార్డు లక్ష్మీనగర్‌లో శనివారం సాయంత్రం 'మేము సిద్ధం, మా బూతు సిద్ధం'సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో 69 రోజులుగా గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించామన్నారు. నియోజకవర్గంలో కొన్ని రూ.కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అందులో భాగంగా 13వ వార్డులో గెడ్డల ఆధునికీకరణ, రోడ్లు, కాలువలు, యూపీహెచ్‌సీల నిర్మాణం పూర్తి చేశామన్నారు. వార్డులో ఇంకా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగడానికి, సచివాలయం వ్యవస్థ అవసరం ఎంతైనా ఉందని, అది కొనసాగడానికి మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాల్సిందేనని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన వెలగపూడి అభివృద్ధిని గాలికి వదిలేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెల్ల సునీత, పార్టీ ఎస్సీ విభాగం జోనల్ ఇన్‌చార్జి అల్లంపల్లి రాజబాబు, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ కె.మోహన్‌రావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కెల్ల సత్యనారాయణ, విక్టర్, కంచర్ల అచ్యుతరావు, పిల్లి వీర్రాజు, బేత దుర్గారావు, శిరీష, సాగరిక, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దూరవిద్య కోర్సుల నాణ్యతకు ప్రాధాన్యం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రంలో అందించే కోర్సుల రూపకల్పన నుంచి నిర్వహణ వరకు ప్రతి దశలో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తెలిపారు. శనివారం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో దూరవిద్యలో సంస్కరణలు అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ సరైన దిశలో చేసే సంస్కరణలు భవిష్యత్తులో మంచి ఫలితాలు అందిస్తాయన్నారు. విద్యా రంగంలో పని చేస్తున్న వారంతా సేవా దృక్పథంతో నడుచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో స్వల్పకాలిక కోర్సుల ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. దూరవిద్యలో చదివే విద్యార్థులకు సైతం రానున్న కాలంలో ప్లేస్‌మెంట్స్ కల్పించే దిశగా కృషి చేస్తామన్నారు. కేంద్రం సంచాలకుడు ఆచార్య కె.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ పరీక్షల్లో ఓఎంఆర్ జవాబు పత్రాలను ప్రవేశ పెడుతున్నామన్నారు. రానున్న కాలంలో ఆన్‌లైన్ కోర్సులకు గణనీయంగా డిమాండ్ ఏర్పడుతుందన్నారు. ప్రస్తుతం తమ కేంద్రంలో అందించే అన్ని సేవలకు ఆన్‌లైన్లో చెల్లింపులు జరిపే సదుపాయం కల్పించామన్నారు. ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ మాట్లాడుతూ ఎస్‌డీఈని అభివృద్ధి చేసిన విధానం చాలా బాగుందన్నారు. లక్ష మంది విద్యార్థులకు సేవలు అందించడం లక్ష్యంగా పని చేయాలని సూచించారు. దూరవిద్య కేంద్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ జయరామ్ రచించిన బీఈడీ పుస్తకాలను వీసీ ఆవిష్కరించారు. ఈ సదస్సులో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఎస్‌డీఈ అసోసియేట్ డైరెక్టర్ ఆచార్య చంద్రశేఖర్, ఏయూ దూరవిద్య స్టడీ సెంటర్లు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు



శిక్షణలో పాల్గొన్న కామర్స్ అధ్యాపకులు

మద్దిలపాలెం : డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు జిల్లాలకు చెందిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల కామర్స్ అధ్యాపకులు ఐదు రోజులుగా జరుగుతున్న శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. కళాశాలలో ఈ నెల 18 నుంచి 23వ తేదీ వరకూ కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్, ఐఐటీ ఢిల్లీ బృందం సభ్యులు ఆన్‌లైన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. నూతన అంశాలపై అధ్యాపకులు పట్టు సాధించడానికి ఈ శిక్షణ దోహదపడతాయని ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు జిల్లాల నుంచి 50 మంది అధ్యాపకులు, రిసోర్స్ పర్సన్‌లు, కో–ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు ముమ్మరం



దీన్‌దయాల్‌పురం కూడలిలో తనిఖీలు చేస్తున్న ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం

ఆరిలోవ: ఆరిలోవ ప్రాంతంలో ఎన్నికల అధికారులు వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శనివారం ఆరిలోవ ప్రాంతంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు పలు చోట్ల వాహనాల తనిఖీలు చేశారు. బీఆర్‌టీఎస్ రోడ్డుతో పాటు ముడసర్లోవ కొత్త రోడ్లు, దీన్‌దయాల్‌పురం నుంచి శ్రీకాంత్‌నగర్, ఆరిలోవ కాలనీకి వెళ్లే రహదారుల్లో వాహనాలను ఆపి పరిశీలించారు. కార్లు, ఆటోలతో పాటు ద్విచక్ర వాహనాలను సైతం తనిఖీ చేశారు. కార్ల డిక్కీ తెరిచి వాటిలో ఉన్న బ్యాగులు చెక్ చేశారు. ఆటోల్లో సీట్ల కింద పరిశీలించారు. ద్విచక్ర వాహనచోదకుల బ్యాగులను తనిఖీ చేశారు. సాధారణ ఎన్నికల నియమ నిబంధనలు ప్రకారం తనిఖీలు చేపట్టినట్లు సిబ్బంది తెలిపారు. స్థానికులు, వాహనచోదకులకు ఎన్నికల నియమ, నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

వైభవంగా గౌర పూర్ణిమ



శ్రీకృష్ణ బలరాములకు అభిషేకం చేస్తున్న అర్చకులు

ఎంవీపీ కాలనీ: హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో శనివారం ఎంవీపీ కాలనీలోని ఏఎస్ రాజా మైదానంలో గౌర పూర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత శ్రీనితాయి గౌరంగ విగ్రహాలకు(శ్రీకృష్ణ బలరాముల విగ్రహాలకు) అభిషేకం నిర్వహించారు. పూలతో హోళీ జరిపారు. పలువురు ప్రముఖులు పాల్గొని శ్రీకృష్ణ, బలరాములకు పల్లకి సేవ చేశారు. శ్రీకృష్ణ చైతన్య మహా ప్రభువు జయంతి ఉత్సవాలలో భాగంగా ఈ వేడుకలు నిర్వహించినట్టు హరేకృష్ణ మూవ్‌మెంట్ ప్రతినిధులు తెలిపారు.

రూరల్ తహసీల్దారు కార్యాలయం ఆధునికీకరణ



రూరల్ తహసీల్దారు కార్యాలయం ఆవరణలో జేసీబీతో చదును చేస్తున్న దృశ్యం

ఆరిలోవ: రూరల్ తహసీల్దారు కార్యాలయాన్ని(చినగదిలి మండలం కార్యాలయం) ఆధునికీకరించడానికి అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యాలయం ఆవరణలో పనులు చేపట్టడంతో పాటు లోపల భాగాల్లో మరమ్మతులు చేపట్టి రూపురేఖలు మార్చనున్నారు. ఇందులో భాగంగా తహసీల్దారు చాంబర్ రూపురేఖలలో మార్పు చేశారు. కార్యాలయం ఆవరణలో కొన్ని చెట్లు, రేకుల షెడ్లను తొలగించారు. మట్టి దిబ్బలను జేసీబీతో తొలగించి రోడ్డుకు సమాంతరంగా చదును చేస్తున్నారు. దీంతో కొద్ది రోజుల్లో ఈ కార్యాలయానికి కొత్త శోభ రానుంది. దీనికి సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున శనివారం సందర్శించారు. అనంతరం భీమిలి ఆర్డీవో భాస్కరరెడ్డి, ఇతర అధికారులతో కలసి తహసీల్దారు కార్యాలయానికి చేరుకుని ఇక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు.